నూతన సంవత్సరానికి ముందస్తు పింఛను పంపిణీ

విశాలాంధ్ర - హిరమండలం : నూతన సంవత్సరానికి ముందస్తు గా మండలంలోని తంప గ్రామంలో, ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు బుధవారం పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న రోజుల్లో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ఇంటి వద్దకే చేరుతాయని, సెలవు దినాలు ముందు రోజే పంపిణీ చేసిన ఘనత దేశ చరిత్రలోనే ఒక్కసీఎం చంద్రబాబు నాయుడుకే చెందుతుందని ఎమ్మెల్యే కొనియాడారు. కార్యక్రమంలోఎంపీపీ ప్రతి నిధి తూలుగు తిరుపతి రావు. మండల టీడీపీ అధ్యక్షులు దారపు ధిల్లేశ్వరరావు టీడీపీ ప్రధాన కార్యదర్శి కొల్లి నాగరాజు హిరమండలం పట్టణ టీడీపీ అధ్యక్షులు డా.పోతు రాజు శ్రీధర్ పి.అప్పన్నరెడ్డి బొత్స శ్రీనివాస్ సర్పంచ్‌లు సుంకరి కోటేశ్వరరావు, ఎం.రామారావు, ఎం.గణపతి, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సహకార రంగం బలోపేతమే ప్రభుత్వ లక్ష్యం

వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

విశాలాంధ్ర - శ్రీకాకుళం : సహకార వ్యవస్థ కోట్లాది మంది సామాన్యుల జీవితాలతో ముడిపడి ఉందని, ఈ రంగాన్ని బలోపేతం చేసి ప్రజలకు మరింత చేరువ చేయడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. బుధవారం శ్రీకాకుళంలోని అంబేద్కర్ ఆడిటోరియంలో నిర్వహించిన 'అంతర్జాతీయ సహకార సంవత్సరం - రాష్ట్ర స్థాయి సహకార సదస్సు 2025' ముగింపు వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డీసీసీబీ డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించిన అనంతరం ఏర్పాటు చేసిన స్టాళ్లను ఆయన సందర్శించారు. సదస్సులో మంత్రి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం 2025ను సహకార సంవత్సరంగా ప్రకటించిందని, ఈ ముగింపు వేడుకలు శ్రీకాకుళం జిల్లాలో జరగడం సంతోషదాయకమని అన్నారు. దేశవ్యాప్తంగా 29 కోట్ల మంది సభ్యులున్న ఈ వ్యవస్థ ప్రాముఖ్యతను గుర్తించి కేంద్రం ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసింది. గతంలో వాణిజ్య బ్యాంకులు ఉన్నప్పటికీ, గ్రామీణ రైతాంగానికి క్షేత్రస్థాయిలో అండగా నిలిచేందుకు సహకార సంఘాలు ఎంతో అవసరమని ఆయన స్పష్టం చేశారు. ఒకప్పుడు సాంకేతికతకు దూరంగా ఉన్న ఈ వ్యవస్థ, ఇప్పుడు కంప్యూటరీకరణ ద్వారా వాణిజ్య బ్యాంకులతో పోటీ పడే స్థాయికి ఎదిగిందని కొనియాడారు. శ్రీకాకుళం వంటి తీర ప్రాంత జిల్లాల్లో మత్స్య సంపద పుష్కలంగా ఉన్నప్పటికీ, సరైన సదుపాయాలు లేక మత్స్యకారులు వలస వెళ్తున్నారని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. జెట్టీలు, పోర్టుల నిర్మాణంతో పాటు కోల్డ్ స్టోరేజ్ వసతులను కల్పిస్తాం. నాబార్డ్ సహకారంతో మరిన్ని ప్రాజెక్టులను డిజైన్ చేసి వలసలను అరికడతాం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సహకార రంగంలో దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిచేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనల మేరకు సహకార వ్యవస్థను పూర్తిగా గాడిలో పెట్టిన తర్వాత, పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించి ముందుకు తీసుకెళ్తామని మంత్రి వెల్లడించారు. నూతనంగా ఏర్పడిన పీఏసీఎస్ కమిటీలు అన్ని వర్గాల ప్రజలకు సేవలు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా డిఆర్డిఏ పిడి కిరణ్ కుమార్ కు సిక్కోలు డ్వాక్రా బజార్ నిర్వహణకు గాను నాబార్డ్ నుంచి రుణ సహాయాన్ని చెక్కు రూపంలో అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, స్థానిక శాసనసభ్యులు గొండు శంకర్, నాబార్డ్ సీజీఎం గోపాల్, జీఎం కేవీఎస్ ప్రసాద్, మూడు జిల్లాల డీసీసీబీ అధ్యక్షులు కిమిడి నాగార్జున, శివ్వాల సూర్యనారాయణ, తాతారావు, డీసీఎంఎస్ చైర్మన్ చౌదరి అవినాష్, నాబార్డ్ నుంచి డీవీఎస్ వర్మ, డీసీసీబీ సీఈఓ దత్తి సత్యనారాయణ, పలు జిల్లాల సహకార శాఖ అధికారులు, పీఏసీఎస్ అధ్యక్షులు పాల్గొన్నారు.

రబీ సీజన్ పంటలపై యాజమాన్య పద్ధతులు వివరించిన శాస్త్రవేత్త

విశాలాంధ్ర - సంతబొమ్మాలి : ప్రస్తుత రబీ సీజన్లో రైతులు పండిస్తున్న పంటలకు సంబంధించి యాజమాన్య పద్ధతులను ఆముదాల వలస వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్త చిట్టిబాబు తెలియజేశారు. సంతబొమ్మాలి మండలం దండు గోపాల పురంలో ఉన్న రైతుసేవా కేంద్రంలో బుధవారం స్థానిక మండలవ్యవసాయ అధికారి రాళ్లపాటి అప్పారావు ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. నూనె గింజలు పండించే రైతులు తగిన మోతాదులో ఎరువులు వినియో గించాలని తెలియజేశారు. సెనగ మినుము పెసర తో పాటు వరి పంటలుపై యాజమాన్యాన్ని, ఎరువులు వినియోగంపై యాజమాన్యాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు ఉన్నారు.

రాష్ట్ర స్థాయిలో కుసుంపురం విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - కవిటి : మండలం కుసుంపురం ప్రాథమిక పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిఓ మార్షల్ ఆర్ట్స్ పోటీలలో ఐదవ తరగతి విద్యార్థులు లబ్బు శ్రావ్య గోల్డ్‌మెడల్, బొడ్డు అక్షిత్ సిల్వర్ మెడల్ సాధించారు. అలాగే కీలు రోషన్, కీలు లోకేష్, తూగ సందీప్ బ్రాంజ్ మెడల్ కైవశం చుశీఏసుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం జరిగిన ప్రత్యేక పాఠశాలలో ఎంఈవోలు ధనుంజయ మజ్జి, సనపల రామకృష్ణలు వారి ప్రతిభను ఉపాధ్యాయులు పని తీరును కొనియాడారు. ఇటీవల కాలంలో జిల్లాలో ఎక్కడా ఏ పోటీలు నిర్వహించినా కుసుం పురం విద్యార్థులు ప్రతిభ కనబరుస్తూ మండ లంలో ఆదర్శంగా నిలుస్తున్నారని వారు అన్నారు. అనంతరం విద్యార్థులకు అభినందించారు. ఈ కార్యక్రమంలో కాళింగ కార్పొరేషన్ డైరెక్టర్ బార్ల చిన్నబాబు, ప్రధానోపాధ్యాయులు పి.సాయిరాజ్, కాంప్లెక్స్ చైర్మన్ వైకుంఠరావు, కోచ్ సాయికిరణ్, ఉపాధ్యాయులు ఎస్. రాజ బాబు, జగన్ దొళాయి, చంద్రశఖర్, సుజాత, తల్లిదంద్రులు పాల్గొన్నారు.

ఆట్టాడకు 'శ్రమ' అవార్డు

- విశాఖ శ్రామిక ఉత్సవంలోప్రధాన ఉపన్యాసం

- వర్గ దృష్టితోనే అభ్యుదయ సాహిత్యం సాధ్యం

విశాలాంధ్ర - శ్రీకాకుళం : తెలుగు సాహిత్య రంగానికి ప్రత్యేక పరిచయం అవసరంలేని ప్రముఖ రచయిత అట్టాడ అప్పలనాయుడుకు మంగళవారం విశాఖలో జరిగిన శ్రామిక ఉత్సవంలో ' శ్రమ ' అవార్డును పలువురు ప్రముఖుల సమక్షంలో ప్రధానం చేశారు. కవిగా, రచయితగా, సామాజిక విశ్లేషకునిగా అప్పలనాయుడు సుపరిచితులు. రాష్ట్ర ప్రభుత్వ స్వర్ణ హంసతో పాటు ఆయన ఎన్నో అవార్డులు, సత్కారాలు అందు కున్నారు. కేంద్ర సాహిత్య అకాడమీ, తెలుగు విభాగం సభ్యునిగా కూడా పనిచేశారు. మంగళవారం ఉదయం విశాఖ శ్రామిక సాహిత్య వేదికపై 'అభ్యుదయ సాహిత్య భావ ధార 'అనే అంశంపై ఆయన ప్రధానో ఉపన్యాసం చేశారు. సరైన రాజకీయ దృక్పథం, వర్గదృష్టి ఉంటేనే అభ్యుదయ సాహిత్య సృచి జరుగుతుందని స్పష్టం చేశారు. అవార్డు ప్రధాన కార్యక్రమంలో ప్రముఖ సినీ నటుడు, అభ్యుదయ వాది మాదల రవి, సినీనటి రోహిణి, పూర్వ ఎమ్మెల్సీ ఎంవిఎస్ శర్మ, సాయితీ స్రవంతి రాష్ట్ర కార్యదర్శి చీకటి దివాకర్ తదితరులు పాల్గొ న్నారు. అప్పలనాయుడుకు అవార్డు ప్రధాన చేయడం పట్ల అరసం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నల్లి ధర్మారావు, చింతాడ కృష్ణారావు, కదా నిలయం తరపున దాసరి రామచంద్ర రావు, సాహితీ స్రవంతి జిల్లా కన్వీనర్ కే.శ్రీనివాస్, సిక్కోలు బుక్ ట్రస్ట్ వ్యవస్థాపకులు దుప్పల రవికుమార్, ప్రముఖ కవులు కంచరాన భుజంగరావు, కలమట దాసుబాబు హర్షం వ్యక్తం చేశారు.

అవ్వా-తాతల కళ్ళల్లో ఆనందమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర - టెక్కలి : ప్రతి నెల ఒకటో తారీకు ముందే అవ్వాతాతల కళ్ళల్లో ఆనందమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని బిజెపి మండల అధ్యక్షులు మరియు కోటబొమ్మాలి ఏఎంసి డైరెక్టర్ జర్జన రాంజీ అన్నారు. ఎన్టీఆర్ పెన్షన్ భరోసా సందర్భంగా మండలంలోని స్థానిక తొలుసూరిపల్లి గ్రామ పంచాయతీలో ఉన్న పింఛన్దారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న పలు వీధులను సందర్శిస్తూ ప్రజల నుండి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రధానంగా మరుగుదొడ్లులు, వితంతు పెన్షన్లు, డ్రైనేజ్ సమస్య తదితర సమస్యలు తమ దృష్టికి తీసుకు వచ్చారని, త్వరలోనే వాటిని సంబంధిత అధికారులు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం దిశగా చూస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రతి ఒక్కరికి అండగా ఉంటుందని, ఎవ్వరికి ఎలాంటి కష్టం వచ్చినా తమ కార్యాలయానికి వచ్చి తమ సమస్యలను తెలుసుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు గుణ మీనా కుమార్, పంచాయతీ సెక్రెటరీ హరికృష? మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న లోతుగెడ్డ

విశాలాంధ్ర - కొత్తూరు : కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు ఎమ్మెల్యే మామిడి గోవిందరావు సూచనలు మేరకు నూతన సంవత్స రానికి ముందే ఎన్టీఆర్ పెన్షన్ భరోసా పంపిణీ చేస్తుంది టీడీపీ నేత వైస్ ఎంపీపీ లోతు గెడ్డ తులసి వర ప్రసాద్ రావు అన్నారు ఇప్పటి వరకు దేశ చరిత్రలో ఎప్పుడూ ఇలా జరగలేదని లోతుగెడ్డ తులసీ వర ప్రసాద్ రావు గారు అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఆయన వెంట ఉన్నారు.

2 నుంచి పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ

విశాలాంధ్ర - సోంపేట/ కంచిలి : జనవరి 2 నుంచి కంచిలి మండలంలో రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేయనున్నట్లు తహసిల్దార్ ఎస్.రమేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటివరకు కంచిలి మండలంలో రీ సర్వే జరిగిన 31 గ్రామాలలో 11399 మంది రైతులకు మంజూరైన పాస్ పుస్తకాలను ఈ నెల రెండు నుంచి తొమ్మిదవ తారీకు వరకు గ్రామ సభలు నిర్వహించి రైతులకు అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ

తవిశాలాంధ్ర - రణస్థలం : విశాలాంధ్ర మండల కేంద్రం జే ఆర్ పురంలో బుధవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఎచ్చెర్ల శాసన సభ్యులు నడుకుదిటి ఈశ్వరరావు పాల్గొన్నారు. విజయ నగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పల నాయుడు పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు డీజీఎం ఆనందరావు, జన్నాధం నాయుడు, భానోజీ నాయుడు, ప్రభాకర్ కనకరావు పాల్గొన్నారు.

గ్రామీణ వైద్యులకు క్యాన్సర్‌పై అవగాహన

విశాలాంధ్ర - హిరమండలం : బుధవారం విశాఖపట్నం లోని మహాత్మా గాంధీ క్యాన్సర్ హాస్పిటల్ వైద్యులు డా.గౌతమ్ హిరమండలంలోని గొట్టబ్యారేజ్ ప్రక్కన గల తోటలో గ్రామీణ వైద్యులుకు క్యాన్సర్‌పై అవగాహన కల్పించారు. గ్రామాల్లో క్యాన్సర్ పేసెంట్ లుముందు గా గ్రామీణ వైద్యులు వద్దకు వస్తుంటారు. మీరు మా మహాత్మా గాంధీ ఆసుపత్రి కి పంపించండి ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ ద్వారా ఖర్చు లేకుండా వైద్యం అందించడం జరుగుతుందని ఈ విషయం క్యాన్సర్ పేసెంట్‌లకు తెలియజేయాలనీ కోరారు. క్యాన్సర్ వ్యాధి పట్ల భయం వీడాలని క్యాన్సర్ అంటే అన్ వాంటెడ్ గ్రోత్ అఫ్ ది బాడీ అని తెలిపారు. ఈ కార్యక్రమం లో మహాత్మా గాంధి ఆసుపత్రి పిఆర్‌ఓ కే.లక్ష్మణరావు, గ్రామీణ పారా మెడిక్స్ వైద్యులు విష్ణు ప్రసాద్ వండా, సీపాన రామచంద్ర మూర్తి, కూర్మారావు, వై దొరబాబు, కాళీ సింహచలం, రాజు, యాదవ రావు, రాము తదితరులు పాల్గొన్నారు.

వేరుశనగ పంటల్లో మేలైన యాజమాన్య పద్ధతులు పాటించండి

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : కోటబొమ్మాళి మండలము, రేగులపాడు గ్రామంలో నూనె గింజల జాతీయ మిషన్‌లో భాగంగా, జిల్లా వనరుల కేంద్రం, శ్రీకాకుళం వారు రబీ 2025 - 26 సీజన్‌లో వేరుశెనగ పంటలో మేలైన యాజమాన్య పద్ధతులపై రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేరుశెనగ పంటలో ఎరువుల యాజమాన్యం అండ్ పురుగు, తెగులు యాజమాన్యం గురించి వివరముగా రైతులకు తెలియ పరిచి, రైతుల యొక్క సాగు సమస్యలకు శాస్త్రవేత్తలు పరిష్కారం తెలియజేసారు. ఈ కార్యక్రమంలో టెక్కలి సబ్ డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకుకు కె.జగన్మోహన్ రావు, వ్యవసాయ పరిశోధన కేంద్రం, ఆమదాలవలస శాస్త్రవేత్త అండ్ హెడ్ డాక్టర్ జి.చిట్టిబాబు, శ్రీకాకుళం జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి వై సురేష్ , మండల వ్యవసాయాధికారి ఎస్. గోవింద రావు, వి.ఏ.ఏ, గ్రామ పెద్దలు అండ్ రైతులు పాల్గొన్నారు.

పింఛన్లు పంపిణీ

విశాలాంధ్ర - వజ్రపుకొత్తూరు : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 31వ తేదీ బుధవారం మండలం డోకుల పాడు గ్రామంలో పింఛన్లు పంపిణీ చేసినట్లు మండల ఎంపీడీవో రమేష్‌నాయుడు తెలిపారు. 1వ తేదీ నూతన సంవత్సరం కనుక డిసెంబరు 31వ తేదీన పింఛన్లు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎపిఎం గొడబ ప్రసాద్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

అఖిలభారత మహాసభలకు కార్మికులు కదలిరండి..

విశాలాంధ్ర - పోలాకి : విశాఖపట్నంలో ఈ నెల 3వ తేదీ నుండి జనవరి 4వ తేదీ వరకు నిర్వహించే సిఐటియు అఖిలభారత మహాసభలకు కార్మికులంతా కదిలి వచ్చి జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గంగరావు సింహాచలం, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జోగి గన్నయ్య, సిఐటియు నాయకులు కాల నరసింహ, జోగి నరసింహ తోట రాజు బుధవారం ఉర్జాములో విస్తృతంగా ఆటో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గంగరావు సింహాచలం మాట్లాడుతూ జనవరి 4 వ తేదీన మధ్యాహ్నం రెండు గంటలకు విశాఖపట్నం ఆర్టీసీ కాంప్లెక్స్, అంబేద్కర్ విగ్రహం నుంచి ప్రదర్శన అనంతరం ఆర్కే బీచ్ వద్ద భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్పొరేట్లకు మేలు చేసేందుకు, కార్మికవర్గ హక్కులను హరించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకుంటున్నాయని, ఈ విధానాలకు వ్యతిరేకంగా బలమైన కార్మిక ఉద్యమాన్ని నిర్మించడంలో సీఐటీయూ అగ్రభాగాన నిలిచిందని ఆయన తెలిపారు. కార్మిక వర్గం దశాబ్దాలుగా అనేక త్యాగాలతో సాధించుకున్న కార్మిక హక్కులను కార్పొరేట్ల ప్రయోజనాల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాస్తున్నాయని విమర్శించారు. కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామీణ పేదలకు పని హక్కుగా ఉన్న మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పేరు మార్చి నిర్వీర్యం చేసేందుకు కొత్త చట్టాన్ని తీసుకురావడం దుర్మార్గం అన్నారు. నాలుగవ తేదీన జరుగు ప్రదర్శన బహిరంగ సభకు కార్మికులు, కష్టజీవులు, రైతులు వ్యవసాయ కార్మికులు మేధావులు విద్యార్థి, యువజనలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తలసముద్రం మోహన్ రావు, దేవాది ఉమా, కురమాన సవరయ్ తదితరులు పాల్గొన్నారు.

భద్రతకు శక్తి యాప్ ఓ రక్షణ కవచం : ఎస్ఐ కె.రాము

విశాలాంధ్ర - టెక్కలి : మహిళల భద్రతకు శక్తి యాప్ ఓ రక్షణ కవచమని టెక్కలి సబ్ ఇన్స్పెక్టర్ కే రాము అన్నారు. మండల పరిధిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చాకపల్లి పాఠశాల విద్యార్థులకు బుధవారం శక్తి యాప్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శక్తి యాప్ ప్రతి ఒక్కరి మొబైల్ ఫోన్లో డౌన్లోడ్ చేసుకోవాలని తెలిపారు. శక్తి యాప్ వలన ఎప్పుడు ఏ నిమిషములోనైనా ఆపదలో ఉంటే శక్తి యాప్ లో ఉన్న ఎస్ఓఎస్ ను క్లిక్ చేసిన వెంటనే తమ ఉన్న ప్రదేశ సమాచారాన్ని దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్కు వెళ్తుందన్నారు. మాదకద్రవ్యాలకు ఎక్కువ శాతం విద్యార్థి దశలోనే బానిసలవుతున్నారని, మత్తు పదార్థాలకు ప్రతి ఒక్కరూ దూరంగా ఉండాలని విద్యార్థులకు అర్థమయ్యేలా సూచించారు. అలాగే ఈమధ్య ఎక్కువ శాతం మొబైల్ ఫోన్లు ద్వారా మోసపోతున్నారని, ఫేస్బుక్, ఇంస్టాగ్రామ్, ట్విట్టర్ మొదలైన వాటి ద్వారా సైబర్ నేరగాళ్లు తమ బయో డేటాను తెలుసుకొని తమ ఆధార్ నెంబర్, ఫోన్ నెంబర్, బ్యాంకు ఖాతా నెంబర్ అనే రహస్యాలైన ఖాతా నెంబర్లు తెలుసుకొని తమ ఎకౌంట్లో ఉన్న డబ్బులు కాజేస్తున్నారని వీరినే సైబర్ నేరస్తులు అని అంటారని వీరితో జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. అలాగే పిల్లల భద్రత, చిన్నారులపై లైంగిక వేధింపులు, మహిళలు రక్షణ, గృహహింస, వరకట్నం వేధింపులతో ఇబ్బందులు పడితే వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్కు ఆశ్రయించాలని, లేదా శక్తి యాప్ను వినియోగించుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు శక్తి టీం గిరిధర్, ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు కే.నారాయణరావు, కె.మురళి కృష్ణ, పి.చిన్నారావు, కె.సుధారాణి, సిహెచ్ భారతి, టి.వైకుంఠరావు, బి.నారాయణరావు, సిఆర్పి కే.తిరుపతిరావు, ఎస్.రమేష్ తదితర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పేదలకు భరోసాగా కూటమి ప్రభుత్వం

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : పేదలకు భరోసా కల్పించే సంక్షేమ పాలనలో భాగంగా స్వయంగా పాల్గొని పింఛన్లు అందజేయడం తనకు ఎంతో సంతృప్తినిస్తోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి మండలం ప్రకాష్‌నగర్ కాలనీలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను మంత్రి స్వయంగా లబ్ధిదారులకు పంపిణీ చేసి ప్రజల మనసులు గెలుచుకున్నారు. నూతన సంవత్సరం సందర్భంగా జనవరి 1వ తేదీకి బదులు డిసెంబర్ 31వ తేదీన ఒక రోజు ముందుగానే పింఛన్లు అందజేయడం ద్వారా కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి ఎంతటి ప్రాధాన్యం ఇస్తోందో మరోసారి చాటిందని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టెక్కలి ఆర్డీవో కృష్ణమూర్తి, పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరివర ప్రసాద్, రాష్ట్ర కళింగ కోమటి సంఘ అధ్యక్షులు మరియు రాష్ట్ర టిడిపి కార్యదర్శి బోయిన గోవిందరాజులు, టీడీపీ మండల అధ్యక్షులు మరియు రాష్ట్ర మిల్లర్ల సంఘ అధ్యక్షులు బోయిన రమేష్, మాజీ ఎంపిపి తర్ర రామకృష్ణ, అధికారులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

భూముల రీసర్వే అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బగ్గు

విశాలాంధ్ర - పోలాకి : మండలంలో మబగాం గ్రామంలో బుధవారం నిర్వహించిన భూముల రి - సర్వే అవగాహన కార్యక్రమంలో ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భూ సంబంధిత సమస్యల పరిష్కా రానికి కూటమి ప్రభుత్వం భూముల రీసర్వే ప్రక్రియ చేపట్టిందని అన్నారు. భూ హక్కు దారులను కచ్చితంగా గుర్తించేందుకు అవసరమైన నూతన పట్టాదార్ పాస్ పుస్తకాలను కూటమి ప్రభుత్వం అందజేస్తుందని రైతులకు వివరించారు. గత ప్రభుత్వ తప్పుడు విధానాల వల్ల ఒకరి భూమి ఇంకొకరి పేరు మీద ఉండడం, భూహక్కు పత్రాలలో సర్వే నెంబర్లు తేడాగా ఉండడం, మొదలకు సమస్యల వల్ల రైతులు చాలా ఇబ్బందులు ఎదుర్కున్నారని, వాటిని సమూలంగా పరిష్కరించేందుకు వెబ్లాండ్ విధానం ద్వారా, రైతు ఈకెవైసిని నమోదు చేసి రాష్ట్ర ప్రభుత్వ రాజముద్రలతో పట్టాదారు పాస్ పుస్తకాలను జనవరి రెండవ తేదీ నుండి అందజేయడం జరుగుతుందని తెలిపారు. ముందుగా గ్రామంలో రైతులతో కలిసి భూముల రి సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాయ రవి, ధర్మాన అమ్మనాయుడు, తహశీల్దార్ శ్రీనివాసరావు సచివాలయం సిబ్బంది కూటమి నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

అర్హుల కళ్లలో ఆనందం నింపిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : కోటబొమ్మాళి మండలం పొందర వీధికి చెందిన 25 మంది అర్హులైన లబ్ధిదారుల కళ్లలో ఆనందాన్ని నింపారు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు. సుమారు 50 ఏళ్లుగా భూములు సాగు చేస్తున్నప్పటికీ వారి పేర్లపై ఎలాంటి అధికారిక పత్రాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని లబ్ధిదారులు మంత్రి దృష్టికి తీసుకురావడంతో సమస్యకు పరిష్కారం లభించింది. ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకున్న మంత్రి, సమస్యను తక్షణమే పరిష్కరించాలని రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఆయన ఆదేశాల మేరకు అధికారులు సమగ్ర సర్వే నిర్వహించి, అర్హులైన లబ్ధిదారులను గుర్తించి వారికి వన్-బీ భూమి పత్రాలను పంపిణీ చేశారు. త్వరలో వీరందరికీ పట్టాదర పాస్ పుస్తకాలు పంపిణీ చేయనున్నారు. కార్యక్రమంలో టెక్కలి ఆర్డీవో కృష్ణమూర్తి, పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరివర ప్రసాద్, తెలుగు దేశం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అర్హులందరికీ పింఛన్‌లు అందజేస్తాం : ఎమ్మెల్యే బెందాళం అశోక్

విశాలాంధ్ర - కవిటి : అర్హులైన ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వం పింఛన్‌లు అందజేస్తుందని, ప్రస్తుతం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్ అన్నారు. బుధవారం తన కార్యంపు కార్యాలయం రామయ్యపుట్టుగలో స్పొజ్ మరియు కిడ్నీ బాధితులకు పది మందికి కొత్త పింఛన్‌లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గానికి 89 కొత్త పింఛన్‌లు మంజూరు అయ్యాయని, వాటిని అందరికీ అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కవిటి, సోంపేట ఎంపీడీవోలు ఎల్.త్రినాధరావు, ఈశ్వరమ్మ, కవిటి ఏవో శ్రీనివాసరెడ్డి, టీడీపీ మండల అధ్యక్షులు పొందల కృష్ణారావు, మాజీ జడ్పీటీసీ బెందాళం రమేష్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

- బల్లిపుట్టుగలో...కిడ్నీ వ్యాధిగ్రస్థులకు పెన్షన్‌లు అందజేత

కవిటి మండలం బల్లిపుట్టుగ గ్రామానికి చెందిన కిడ్నీ వ్యాధి గ్రస్తురాలు బుచ్చుల మాణిక్యమ్మ నూతంగా మంజూరు అయిన పింఛన్ సొమ్మును బుధవారం బార్ల చిన్నబాబు చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంతోనే సంక్షేమం అందుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ పాండు, యూత్ లీడర్ అశోక్, బార్ల ప్రదీప్, వీఆర్‌వో కిరణ్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

నిద్రమత్తులో ఆహార నియంత్రణ విభాగం..!

- ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్న హొటళ్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు నిర్వాహకులు

- ఆహార నాణ్యతకు తిలోదకాలు

- ఆరోగ్యంపై ప్రభావం చూపే చైనా సాల్ట్, ఇతర రసాయనాలు, రంగులతో మెరిసే వంటలు

విశాలాంధ్ర - శ్రీకాకుళం : జిల్లాలో ఆహార నియంత్రణ విభాగం నిద్రమత్తులో ఉందని ప్రజలు వ్యంగ్యంగా వ్యాఖ్యానిస్తున్నారు. తొంగి చూస్తే ఇందులో వాస్తవం ఉందేమో అనిపించక మానదు. క్షేత్రస్థాయిలో ఆహార పదార్థాలు కల్తీ మరియు హొటళ్లలో ఆహార నాణ్యత లోపాలను పరిశీలించేందుకు ఒక ప్రత్యేక విభాగం ఉందన్న విషయమే జిల్లా ప్రజలకు తెలియదంటే ఈ విభాగం పనితీరు ఏ విధంగా ఉందో ఊహించుకోవచ్చు. క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ, పరిశీలన, కేసులు నమోదు వంటివి కేవలం కాగితాలకే పరిమితం కావడం వలన నాణ్యమైన సామాగ్రి లేదా ఆహారం అనేది ఈ జిల్లాలో అందని ద్రాక్షగా ప్రజలు పేర్కొంటున్నారు.

హోటళ్లలో కానరాని నాణ్యత...

జిల్లా వ్యాప్తంగా ఉన్న హొటళ్లలో ఆహార నాణ్యత ఎండమావిని తలపిస్తోందని వినియోగదారుల భావనగా ఉంది. ప్రత్యేకించి జిల్లా కేంద్రంలోని హొటళ్లో ఈ పరిస్థితి మరీ దారుణంగా ఉందనేది ప్రధాన ఆరోపణ. వీదు హొటల్ లోనూ టేబుల్ నుండి గ్లాసులు, ప్లేట్లు అపరిశుభ్రతతో ఉండడంతోపాటు వంట గదులు చూస్తే ఒంట్లో గుబులు కలిగించే విధంగా ఉంటున్నాయి. కనీస పరిశుభ్రత లేకపోవడం వల్ల వివిధ రకాల కీటకాలకు నిలయాలుగా మారి బ్యాక్టీరియా వివిధ రకాల వైరస్లు చేరి ఆహార ప్రియులకు ఇనెఫెక్షన్లు సోకి అనారోగ్యానికి గురవుతున్నారు. అధిక ధరలకు ఆహార పదార్థాలను విక్రయించడంపై చూపించే శ్రద్ధ పరిశుభ్రతపై చూపిస్తే బాగుంటుందని వినియోగదారులు కోరుతున్నారు. ఇక ధాబాలు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్ల పరిస్థితి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. కనీస పరిశుభ్రత ఈ ప్రాంతాల్లో ఆశిస్తే అది నేతి బీరలో నేతిని ఆశించినట్లు అవుతుందని పలువురి అభిప్రాయం. అత్యంత ప్రమాదకరమైన రసాయనాలతో పాటు కుళ్ళిన మాంసం, గుడ్లు, కూరగాయలతో చేసిన వంటలే ఆహార ప్రియులకు అందించి వారి ఆరోగ్యాలతో ఆటలాడుకోవడం ద్వారా తమ ధన దాహాన్ని యజమానులు తీర్చుకుంటున్నారు. పలుమార్లు జరిపిన తనిఖీల్లో కుళ్ళిన మాంసం, కూరగాయలు వంటివి బయటపడిన విషయం అందరికీ తెలిసిందే. అనంతకాలంలో పూర్తిస్థాయి చర్యలు లేకపోవడం, ఆశించిన స్థాయిలో తనిఖీలు కూడా జరగకపోవడంతో హొటళ్లు, దాబాలు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్ల నిర్వహకులు ఇష్టారాజ్యంగా తమ పాత పద్ధతులను అనుసరించి ఆహార కల్తీకి పాల్పడుతున్నారు. టార్గెట్ల ప్రాప్తికి ప్రతి నెల హొటళ్లు, ధాబాలు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, కిరాణా దుకాణాలు, ఇతర ఆహార సంబంధిత విక్రయ కేంద్రాలపై దాడులు జరిపి ఆహార నాణ్యతను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవడంతో పాటు కేసులు నమోదు చేయాల్సిన ఆహార నియంత్రణ విభాగం యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడమే జిల్లాలో హద్దులు మీరిన ఆహార కల్తీకి పూర్తిస్థాయిలో రాజ మార్గంగా మారిందని వినియోగదారులు దుమ్మెత్తి పోస్తున్నారు. ఫీల్డ్ వర్క్ పేరుతో ఇటు కార్యాలయానికి రాకుండా అటు తనిఖీలు చేయకుండా కేవలం రికార్డులకు మాత్రమే తనిఖీలను పరిమితం చేయడం ద్వారా సిబ్బంది సొంత పనులు చూసుకుంటూ ప్రభుత్వ వేతనాన్ని ఉచితంగా పొందుతున్నారని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. మరోవైపు ప్రతి నెల నెలవారి మామూళ్ళు అందుతుండడమే ఈ విభాగం నిర్లిప్తతతకు మూల కారణమని మరికొందరు తీవ్రంగా విమర్శల వర్షం కురిపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా మంత్రి, కలెక్టర్ తో పాటు ఇతర ఉన్నతాధికారులు ఆహార నియంత్రణ విభాగం పనితీరుపై ప్రత్యేక దృష్టి సారించడంతోపాటు ఆహార కల్తీని నియంత్రించేందుకు తక్షణ నివారణ చర్యలను తీసుకోవాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

ఘనంగా ఎస్‌వీజే విద్యా సంస్థల వార్షికోత్సవం

విశాలాంధ్ర - కవిటి : కవిటిలో ఎస్‌వీజె విద్యా సంస్థల 29వ వార్షికోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌వీజె సంస్థల కారస్పొండెంట్ బీవీవీ ప్రసదరావు మాట్లాడుతూ ప్రస్తుతం విద్యార్థులకు విలువలతో కూడిన విద్య అందించాలని, పోటీ ప్రపంచంలో విద్యార్థుల మధ్య పోటీ తత్వం ఉండాలని. పరీక్ష సమయంలో ఒత్తిడిని తట్టుకునే విధంగా ఉపాధ్యాయులు వారిని తీర్చిదిద్దాలని అన్నారు దానికి సంబంధించి ప్రతీరోజూ యోగా క్లాస్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మేనేజ్‌మెంట్ బి. ఝాన్సీ, ఎస్. విశ్వనాధం, ఎస్‌వీజె జూనియర్, డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్స్, ఎం. భాస్కరరావు, జె. సంగీత, హెచ్‌ఎం ఎన్ఎస్ఎస్ పీవో ఆర్. మహేష్, ఎన్ ఎస్ఎస్ విద్యార్థులు, వాలంటీర్‌లు పాల్గొన్నారు.

ఏళ్ల నాటి నిరీక్షణకు తెర...

- ఇళ్ల పట్టాలతో పూర్తి హక్కులు
- జీఓ 30తో పేదల సొంతింటి కల సాకారం
- రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
- కంపోస్ట్ కాలనీ ఇకపై 'చంద్రన్న కాలనీ'

విశాలాంధ్ర - శ్రీకాకుళం : తఏళ్ల తరబడి ఇళ్లు నిర్మించుకుని, పన్నులు కడుతున్నా.. ఆ నివాసాలపై ఎటువంటి హక్కులు లేక ఇబ్బందులు పడుతున్న పేదలకు అండగా నిలవడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. బుధవారం శ్రీకాకుళంలో నిర్వహించిన కార్యక్రమంలో జీఓ నెం.30 ప్రకారం క్రమబద్ధీకరించిన ఇళ్ల పట్టాలను మంత్రి అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యే గొండు శంకర్‌తో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా కంపోస్ట్ కాలనీ పేరును 'చంద్రన్న కాలనీ'గా మారుస్తున్నట్లు మంత్రి ప్రకటించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. అభ్యంతరాలు లేని ప్రభుత్వ స్థలాల్లో ఇళ్లు నిర్మించుకున్న వారికి పూర్తి అధికారాలు కల్పించేలా యువనేత లోకేష్ ప్రత్యేక చొరవ తీసుకున్నారని, ఆయన సహకారంతోనే జీఓ 30 తీసుకువచ్చామని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్న ఈ పథకాన్ని శ్రీకాకుళం జిల్లాలో అధికారుల కృషి వల్ల తొలిసారిగా గ్రౌండ్ లెవల్‌లో విజయవంతం చేశామన్నారు. కొత్త ఏడాది కానుకగా ఈ పట్టాలు అందజేయడం సంతోషంగా ఉందని, ప్రజలకు ఇచ్చిన 'సూపర్ సిక్స్' హామీలను ఆర్థిక ఇబ్బందులు ఉన్నా అమలు చేసి తీరుతామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం భూ సమస్యలను జటిలం చేసిందని, ప్రస్తుతం రెవెన్యూ సర్వే ద్వారా వాటిని పరిష్కరిస్తున్నామని మంత్రి తెలిపారు. ఏడాదిలోగా రాష్ట్రంలో భూ సమస్యలన్నీ కొలిక్కి రావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారని, ఇందుకోసం రెవెన్యూ అధికారులకు అదనపు అధికారాలు ఇచ్చామని గుర్తు చేశారు. నగరాభివృద్ధిపై మంత్రి మాట్లాడుతూ.. సూర్య మహల్ నుండి పెద్దపాడు వరకు రోడ్డు విస్తరణ పనులు వేగంగా సాగుతున్నాయని, మరిన్ని రోడ్లను విస్తరించి శ్రీకాకుళం మాస్టర్ ప్లాన్‌ను పక్కాగా అమలు చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. రానున్న రథసప్తమి వేడుకలను ఏడు రోజుల పాటు అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని ప్రకటించారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ.. గతేడాది ఫిబ్రవరిలో జీఓ వచ్చినప్పటికీ, ఆర్డీవో, ఎమ్మెల్యేల సమన్వయంతో క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి చేసి పట్టాల పంపిణీ చేపట్టిన మొదటి కార్యక్రమం ఇదేనన్నారు. ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ.. అసెంబ్లీలో ఈ సమస్యను ప్రస్తావించామని, నగరంలోని మరికొన్ని కాలనీలకు కూడా ఈ పద్ధతిలో పట్టాలు అందజేస్తామన్నారు. జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ.. 175 మందికి డీకేటీ పట్టాలు ఇచ్చామని, దీనివల్ల 40 ఏళ్లుగా పన్నులు కడుతున్న వారికి నేడు ఆస్తిపై పూర్తి హక్కు లభించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సాయి ప్రత్యూష, మున్సిపల్ కమిషనర్ ప్రసాదరావు, కూటమి నాయకులు, లబ్ధిదారులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

87 కిలోల గంజాయితో ఒకరి అరెస్టు

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : ఒడిశా నుంచి తరలుతున్న గంజాయి రవాణాను బుధవారం పట్టణ పోలీసులు అడ్డుకున్నారు. పోలీస్ ఇన్‌స్పెక్టర్ ఎం. చిన్నంనాయుడు, పట్టణ సబ్ ఇన్‌స్పెక్టర్ ముకుందరావుతో కలిసి వెల్లడించిన వివరాల మేరకు బర్హంపురం వలంజిపల్లి ప్రాంతానికి చెందిన ప్రఫుల కుమార్ జలి ఆక్టింగ్ డ్రైవర్‌గా పని చేస్తూ గంజాయి రవాణాకు అలవాటు పడ్డాడు. మోహన గుమిగుడ ప్రాంతానికి చెందిన ప్రశాంత్ నాయక్ వద్ద కొనుగోలు చేసిన గంజాయిని విజయనగరంలో హిమాంశు శేఖర్ అప్పగించడానికి వెళ్తున్న క్రమంలో గమనించిన పట్టణ ఎస్సై బృందం అతన్ని రైల్వే ఎల్సీ గేటు వద్ద వాహనాన్ని నిరోధించి విచారించగా గంజాయి అక్రమ రవాణా బయటపడింది. నిందితుడు కారులో రవాణా చేస్తున్న గంజాయి 86.950 కిలోలతో పాటు మొబైల్ ఫోన్ కారును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపర్చినట్లు తెలిపారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర - వజ్రపుకొత్తూరు : శ్రీగాయత్రి విద్యాలయం ముందస్తుగా 2026 నూతన సంవత్సర వేడ్కోలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. బుధవారం గరుడభద్ర సమీపంలో గల శ్రీగాయత్రి విద్యాలయంలో విద్యార్థులచే పలు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ టి.అర్జున్‌చక్రవర్తి మాట్లాడుతూ విద్యార్థులకు తల్లిదండ్రులకు, ఉపాధ్యాయ సిబ్బందికి, అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని, కళాశాలకు మంచి పేరు తెచ్చుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నందికేశ్వర రావు, రామారావు, మాధవరావులు పాల్గొన్నారు.

రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర - సరుబుజ్జిలి : 33/11కే.వి. సరుబుజ్జిలి ఉపకేంద్రం నందు ఆర్.డి.ఎస్.ఎస్. పనిలో భాగంగా కొత్త బ్రేకర్ అమర్చుటకు, జే పొడిగింపు మరియు ఇతర మరమత్తులు చేయుటకు మండల పరిధిలో గల అన్ని 11కే.వి. ఫీడర్స్ పరిధిలో గల సరుబుజ్జిలి, సలంత్రి, కొత్తకోట, రొట్టవలస, రావివలస, వేంకటాపురం, పాలవలస, పురుషోత్తపురం, అలమజీపేట, కే.జి.పేట, కాగితపల్లి, ఎరగం తెలికిపెంట, సుబ్బపేట, పెద్దసవాలాపురం, కొండ్రగూడ, వెన్నెలవలస, చిగురువలస సూర్యనారాయణపురం, గోనెపాడు, బొప్పడం తదితర గ్రామాలకు ఉదయం 08:00 గంటల నుండి మధ్యాహ్నము 02:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడునని తూర్పు ప్రాంత విద్యుత్ సరఫరా సంస్థ, ఎక్స్యూటివ్ ఇంజనీర్, పైడి.యోగేశ్వరరావు తెలిపారు. ఇందు నిమిత్తము అభివృద్ధి పనులుకు ప్రజలు సహకరించాలని కోరారు.

కిడ్నీ వ్యాధిగ్రస్తురాలికి పెన్షన్ అందజేత

విశాలాంధ్ర - కవిటి : కవిటి మండలం బల్లిపుట్టుగ గ్రామానికి చెందిన కిడ్నీ వ్యాధిగ్రస్థురాలు బచ్చుల మాణిక్యమ్మకి బుధవారం నూతనంగా మంజూరైన పింఛన్ సొమ్మును రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ బార్ల చిన్నబాబు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంతోనే పేదలకు సంక్షేమం అందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ పాండు, యూత్ లీడర్ అశోక్, బార్ల ప్రదీప్, వీఆర్వో కిరణ్,గ్రామస్తులు పాల్గొన్నారు.

శాంతియుతంగా 'కొత్త' సంవత్సరాన్ని స్వాగతించాలి

ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి

విశాలాంధ్ర - నరసన్నపేట : నూతన ఆంగ్ల సంవత్సరం-2026 రానున్న నేపథ్యంలో నరసన్నపేట నియోజకవర్గ ప్రజలందరికీ ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తి ముందస్తుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు. బుధవారం రాత్రి ఆయన విశాలాంధ్రతో మాట్లాడుతూ శాంతియుత వాతావరణంలో కొత్త సంవత్సరాన్ని స్వాగతించాలని, నూతన సంవత్సర వేడుకలు ప్రతీ ఒక్కరూ ఆనందంగా, ఉత్సాహంగా జరుపుకోవాలని కోరారు. అదే సమయంలో డిసెంబర్ 31వ తేదీ రాత్రి శాంతి భద్రతలకు ఎటువంటి విఘాతం కలిగించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపటం, రహదారులపై అల్లర్లు చేయటం, శబ్ద కాలుష్యం కలిగించే కార్యకలాపాలకు ప్రతీ ఒక్కరూ దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. ప్రజల భద్రతే కూటమి ప్రభుత్వం లక్ష్యమని, ప్రతీ ఒక్కరూ పోలీసులకు సహకరించి, శాంతియుత వాతావరణంలో కొత్త సంవత్సరాన్ని స్వాగతం పలకాలని అన్నారు.

రంగవల్లిలతో కొత్త సంవత్సరానికి స్వాగతం

విశాలాంధ్ర - కవిటి : కవిటి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినులు నూతన సంవత్సరానికి రంగవల్లులు వేసి స్వాగతం పలికేందుకు ముగ్గులు వేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ కె.సింహాచలం నాయుడు మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకలను భారతీయ సాంస్కృతికి భంగం వాటిల్లే విధంగా ఎటువంటి కార్యక్రమాలు చేయకూడదని అన్నారు. సాంప్రదాయ బద్ధంగా నూతన సంవత్సరానికి స్వాగతం పాలకాలని విద్యార్థినులతో కళాశాల ప్రాంగణంలో ముగ్గులు వేయించారు. ఈ సందర్భంగా విద్యార్థులు బుధవారం ఈ ఏడాది విశేషాలను గుర్తు చేసుకుంటూ రోజంతా ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జి.విష్ణుమూర్తి, పి.హరి, కె.ఉగాది నాయుడు, డి.అనసూయ, బి.శ్రీనుబాబు, జె.పాపారావు, కె.కరుణశ్రీ, రమేష్, ఆనంద్, అంజన, జనార్ధనరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

భగవద్గీత పోటీలు విజేత జగతి బీవీకే

విశాలాంధ్ర - కవిటి : కవిటిలో రఘునాథ స్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా మండల స్థాయి భగవద్గీత పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పివిఆర్ విజ్ఞాన్ భారతి జగతి పాఠశాల 6, 7 తరగతుల విభాగంలో ద్వితీయ స్థానం బి హరిణి, తృతీయ బహుమతి బి.జ్ఞానద, మూడు, నాలుగు, ఐదు తరగతుల విభాగంలో ప్రథమ స్థానం పి జషిత, ద్వితీయ స్థానం పి వైష్ణవి, తృతీయ స్థానం బి గౌతం, ప్రతిభ కనబరచి బహుమతులు సాధించారు. ఈ కార్యక్రమంలో న్యాయ నిర్ణేతలుగా ఉమామహేశ్వరరావు, బల్లెడ యజ్ఞనందం,బి శాంతమూర్తి వ్యవహరించారు. బహుమతి సాధించిన విజేతలకు బహుమతులను ఇంటర్మీడియట్ కళాశాల ప్రిన్సిపల్ సింహాచలం నాయుడు,ఆరింగి రాజు,ఆలయ ధర్మకర్త ఆరంగి రామ్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా జగతి పివిఆర్ విజ్ఞాన భారతి పాఠశాల ఆవరణంలో భగవద్గీత పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు పాఠశాల ప్రధాన ఆచార్య రవిచంద్ర, ఉపాధ్యాయ సిబ్బంది భాగ్యలక్ష్మీ,ధనలక్ష్మి, దివ్య, సుకన్య, భవిత, లోలాక్షి,హైమావతి, సరస్వతి, ముకుందరావు, పాపారావు అభినందించారు.

28 గ్రాముల బంగారు శతమానాలు స్వాధీనం

ముగ్గురు దొంగలను అదుపులోకి తీసుకున్న పోలీసులు

విశాలాంధ్ర - నరసన్నపేట : నియోజకవర్గం పరిధిలోని పలు మండలాల్లో దొంగతనాలకు పాల్పడుతున్న దొంగలను పోలీసులు బుధవారం అదుపులోకి తీసుకున్నారు. ఈ సంధర్భంగా స్థానిక సర్కిల్ ఇన్‌స్పెక్టర్, ఎం.శ్రీనివాసరావు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చేపూరి శేఖర్, మోతి జీవరత్నం, చింతాడ మధు అనే ఈ ముగ్గురు ముద్దాయిలు ప్రతీ గ్రామం తిరుగుతూ స్క్రాప్ సామాన్లు కొనుగోలు చేస్తామని చెప్పి, రాత్రి వేళల్లో ఆయా గ్రామాల్లో దేవాలయాల్లో తాళాలు పగులగొట్టి, విగ్రహాలకు ఉన్న బంగారం, వెండి సామాన్లు దొంగిలించేవారని తెలిపారు. పోలాకి మండలంలో తెల్లవానిపేట, గుప్పెడుపేట, రెహమాన్‌పురం, శివరాంపురం, సంతబొమ్మాళి మండలంలోని, సారవకోట మండలంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో నౌపడ తదితర గ్రామాల్లోని దేవాలయాల్లో సుమారు 28గ్రాముల బంగారం శతమానాలు, 175గ్రాముల వెండి అభరణాలు దొంగతనం చేసారని అన్నారు. వీరు మంగళవారం రాత్రి వనవిష్ణుపురం గ్రామంలోని ఆలయంలోకి దొంగతనానికి వెళ్ళటాన్ని పోలాకి ఎస్.ఐ, రంజిత్ తెలుసుకొని, తన సిబ్బందితో పట్టుకున్నారు. వీరి నుండి బంగారం, వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారని అన్నారు.

చంద్రబాబు ద్వారానే పింఛనుకు భరోసా : ఎమ్మెల్యే మామిడి గోవిందరావు

విశాలాంధ్ర - మెలియాపుట్టి : ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంతోనే బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి భరోసా అని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. మెలియపుట్టి మండలంలో గల మాకనాపల్లి గ్రామంలో బుధవారం నాడు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంలో చేపడుతున్న సంక్షేమ పథకాలు అమలు తదితర వాటితో పాటు గత ప్రభుత్వం ప్రజలకు చేసిన మోసాలను ప్రజలకు తెలియపరిచారు. అలాగే రానున్న రోజుల్లో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇంటి వద్దకే చేరుతాయన్నారు. గ్రామంలో నున్న లిఫ్ట్ ఇరిగేషన్ పాతబడి పూర్తి స్థాయిలో పనిచేయడం లేదని వ్యాధి స్థానంలో కొత్తగా లిఫ్ట్ ఇరిగేషన్ మంజూరు చేయాలని, అలాగే గ్రామంలో ఉన్న రక్షిత మంచినీటి పథకం స్థానంలో కొత్త స్కీము మంజూరు చేయాలని గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకుని వచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు ప్రజాప్రతినిధులు, అధికారులు, కూటమి నాయకులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

విద్యార్థి దశలోని దిశా నిర్దేశం చేసుకోవాలి : కరస్పాండెంట్ లోల్ల రాజేష్

విశాలాంధ్ర - కవిటి : ప్రతి విద్యార్థి విద్యార్థి దశలోనే దిశ నిర్దేశం చేసుకోవాలని,తద్వారా ఉన్నత లక్ష్యాలను చేరుకుంటారని శ్రీ కళ్యాణి జూనియర్ కాలేజ్ కరస్పాండెంట్ లోల్ల రాజేష్ అన్నారు. ఈ మేరకు బుధవారం కవిటిలో లోల్ల నారాయణ మూర్తి కళ్యాణ మండపంలో ఫేర్వెల్ డే ఫంక్షన్ శ్రీ కళ్యాణి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శంకర్రావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా కరస్పాండెంట్ లోల్ల రాజేష్ పాల్గొన్నారు.ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి రాజేష్ తండ్రి శ్రీ కళ్యాణి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ఫౌండర్ కీర్తిశేషులు లోల్ల నారాయణమూర్తి చిత్రపటంకు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఇంటర్మీడియట్ దశలోనే గోల్ ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. మన ప్రాంత విద్యార్థులు జేఈఈ, ఐటి లో మంచి ర్యాంకులు సాధించి ఉద్దాన ప్రాంతానికి పేరు తీసుకురావాలని కోరారు.అనంతరం విద్యార్థులచే సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

జనసేన ఇంఛార్జ్ ప్రవీణ్‌కుమార్ వితరణ

విశాలాంధ్ర - నరసన్నపేట : నియోజకవర్గ జనసేన ఇంఛార్జ్, బలగ ప్రవీణ్‌కుమార్ మరోసారి తన ధాతృత్వాన్ని నిరూపించు కున్నారు. నరస న్నపేట మండలంలోని కరగాం పంచాయితీ నారాయణవలస గ్రామానికి చెందిన ధీర్ఘాశి సాయమ్మకు, జలుమూరు మండలం గుండువలస గ్రామానికి చెందిన గొండు సుశీల తదితరులు అనారోగ్య సమస్యలతో ఇబ్బందులకు గురైనారని తెలుసుకొని, నియోజకవర్గ జనసైనికులతో ఒక్కో కుటుంబానికి రూ.3,000చొప్పున్నా ఆర్థిక సహాయం చేశారు. ఈ సంధర్భంగా జనసేన ఇంఛార్జ్, బలగ ప్రవీణ్‌కుమార్ విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంటూ భవిష్యత్తులో కూడా వారి కుటుంబాలకు అండగా ఉంటామని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసైనికులు, బంటుపిల్లి తిరుపతిరావు, అసిరినాయుడు, అప్పలనాయుడు, శ్రీనివాసరావు, చిట్టి రమణ, జితేంద్ర పాల్గొన్నారు.

స్కూల్ టీచర్స్ అసోసియేషన్ డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించిన డీఈఓ

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : స్కూల్ టీచర్స్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ (ఏపీఎస్టీఏ) డైరీ, క్యాలెండర్‌ను జిల్లా విద్యాశాఖాధికారి ఎ. రవిబాబు, జిల్లా అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ ఎగ్జామ్స్ చంద్రభూషన్, జిల్లాలో ఎగ్జామ్స్ బోర్డు సెక్రటరీ సంజీవరావు తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ నూతన సంవత్సరంలో జిల్లాలో విద్యాభివృద్ధికి యూనియన్ లు సహకరించాలన్నారు. వందరోజుల యాక్షన్ ప్లాన్ పగడ్బందిగా అమలు జరిగి పదవ తరగతి ఫలితాలలో మొదటి స్థానంలో నిలవాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమం లో యూనియన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి తమ్మినాన చందనరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె. కె. రామిరెడ్డి, నెమలిపురి విషు?మూర్తి, జిల్లా అధ్యక్షులు సప్పటి మల్లేసు, ప్రధాన కార్యదర్శి పి. గోవిందరాజులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరిస్తాం

విశాలాంధ్ర - నందిగాం : మండలం టెక్కలి డి విజన్‌లోకి చేర్చబడిన, మండలంలో ఉన్న 112 రెవెన్యూ గ్రామాల్లో ఉన్న సమస్యలు పరిష్కరి స్తామని టెక్కలి ఆర్డీవో కృష్ణమూర్తి అన్నారు. స్థానిక తహశీల్దారు కార్యాలయాన్ని బుధవారం పరిశీలించారు. రీ సర్వే వేగవంతం చేసామన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు సోమే శ్వరరావు, తెదేపా నాయకులు అజయ కుమార్, బాలకృష్ణ, చంద్రశేఖరరావు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీ

యువకుడికి గాయాలు

విశాలాంధ్ర - నందిగాం : స్థానిక వల్లయ్య ఖానా వద్ద ద్విచక్ర వాహనంపై పలాస నుంచి టెక్కలి వెళ్తున్నపలాస పల్లి వీధికి చెందిన యశ్వంత్ కి గుర్తు తెలియని వాహనం ఢీ కొనడం తో గాయాల పాలయ్యాడు. క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం టెక్కలి జిల్లా ఆసుపత్రికి తరలించారు. పోలీసులు దర్యాప్తు చేపడుతున్నారు.

పెద్దమ్మ తల్లి ఆలయం రహదారికి భూమి పూజ

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : సంతబొమ్మాళి మండలం ఉమిలాడ పంచాయతీ పెద్దకొవిరిపేట గ్రామంలో ఉన్న పెద్దమ్మతల్లి అమ్మవారి ఆలయంకు సిమెంట్ రోడ్డు నిర్మాణానికి బుధవారం భూమి పూజ జరిగింది. ఈ రహదారి నిర్మాణానికి వైయస్సార్ పార్టీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ కెల్లి జగన్నాయకులు (గోవిందరావు) స్వంత నిధులు సమకూర్చేందుకు ముందుకొచ్చారు. ప్రధాన రహదారి నుంచి దాదాపు 300 మీటర్లు దూరం ఉన్న ఈ రహదారి దుస్థితి ని గ్రామస్తులు ఇటీవల జగన్నాయకులు దృష్టికి తీసుకువెళ్లారు. రహదారి కోసం తను నిధులు ఇస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ మేరకు జగన్నాయకులు దగ్గరుండి గ్రామస్తులు వార్డు సభ్యులు కొవిరి రామారావు చేతులు మీదుగా రహదారి నిర్మాణానికి భూమి పూజ చేయించారు. ఈ కార్యక్రమం లో గణగళ్ల గురుమూర్తి, సూరాడ సుభాష్, గ్రామ పెద్దలు , గ్రామస్తులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - శ్రీకాకుళం : వంద సంవత్సరాలు పూర్తి చేసుకోబోతున్న రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ నూతన క్యాలెండర్ను జిల్లా విద్యా శాఖ అధికారి రవిబాబు చేతుల మీదుగా మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పిట్ట గంగన్న, సోయి నాగేశ్వరరావులు ఉపాధ్యాయ సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తున్నందుకు గాను జిల్లా విద్యాశాఖ అధికారి గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. 1927 వ సంవత్సరంలో స్థాపించబడ్డ రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ మరో రెండు సంవత్సరాల్లో వంద సంవత్సరాలు పూర్తి చేసుకోబోతోందని, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తమ సంఘం నిరంతరం శ్రమిస్తుందని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు గండేపల్లి మల్లేశు, రాష్ట్ర మహిళా కార్యదర్శి కె పద్మావతి, పూర్వ అధ్యక్షులు ఎస్ జనార్ధన రావు, ఇతర ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సెలవులో టీచర్లు... గాలిలో విద్యార్థులు..

- విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించిన అధికారులు
- ఏకోపాధ్యాయ పాఠశాలల తీరిది

విశాలాంధ్ర - ఆమదాలవలస : ప్రభుత్వం విద్యా వ్యవస్థను బలోపేతం చేయటంలో నిరంతరం లక్ష్యసాధన కోసం పాలకులు శ్రమిస్తుంటే కొంతమంది అధికారులు నిర్లక్ష్య ధోరణి కారణంగా వ్యవస్థ బ్రష్టు పట్టిపోతుందన్న విమర్శలు వినిపిస్తు న్నాయి. ఈ దుస్థితి ఏకో ఉపాధ్యాయ పాఠశాలల్లో స్పష్టంగా కనిపిస్తోంది. ఇయర్ ఎండింగ్ కావడంతో ఉన్న సెలవులను వినియోగించుకోవాలని అన్న ఆలో చనతో డిసెంబర్ నెలలో సెలవులు ఉన్న ఉపాధ్యా యులు వాటిని వినియోగించుకుంటున్నారు. సెలవు మంజూరు చేయవలసిన మండల విద్యాశాఖ అధి కారి తన సొంత పనులపై అన్నవరం వెళ్లేందుకు ని చేయించుకుని సెలవుకు దరఖాస్తు చేసుకున్న వారి అందరి పేర్లను లీఫ్ యాప్ లో నమోదు చేయడంతో మంజూరు చేసి తన సొంత పనులపై అన్నవరం వెళ్ళి పోయారు. లీవు మంజూరు చేసిన ఏకోపాధ్యాయ పాఠశాలల్లో పిల్లలను గాలికి వదిలేసారు. లీవ్ పైన ఉపాధ్యాయులు గాలి తిరుగులకు విద్యార్థులు అన్న చందాల మారింది. ఇది ఇలా ఉండగా లీవ్ పైన వెళ్లిన ఉపాధ్యాయుల స్థానంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాల్సిన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాల్సిన అధికారి కనీస చర్యలు చేపట్టకపోవడంతో వ్యవస్థ ఎంత దిగజారిందో అవగతం అవుతుంది. ప్రత్యామ్నా య ఏర్పాట్లు లేకపోవడంతో విద్యార్థులు ఆరుబ యట తిరుగుతున్నారు. కనీసం మధ్యాహ్న భోజన సదుపాయం అందించే వ్యక్తులు కూడా కరువయ్యా రు. వ్యవస్థలో లోపాల కారణంగా విద్యార్థులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. మండలంలోని కొల్లివలస, దూసి, దివంజీపేట పాఠశాలల్లో ఇద్దరు ముగ్గురు విద్యార్థులు మాత్రమే ఉన్నారు. వీరికి కూడా కనీస ప్రభుత్వం కల్పించే సౌకర్యాలు అందించ డంలో విద్యాశాఖ అధికారులు విఫలమయ్యారు. నీవు మంజూరు చేసినప్పుడు సంబంధిత ఎమ్మార్సీ లు సంబంధిత ఎమ్మార్సీలు విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియజేసి ప్రత్యామ్నాయ ఏర్పాట్లకు ప్రయత్నాలు చేయాల్సి ఉన్నప్పటికీ మండలంలో విద్యా వ్యవస్థ బ్రష్టు పట్టింది అనడానికి ఇవన్నీ ఉదాహరణలే. ఉన్నతాధికారులు అధికారుల పనితీరు పై పరిశీలన చేసి చర్యలు చేపట్టి భవి ష్యత్తును అందించే విద్యార్థులకు బాసటగా నిల వాలని సర్వత్ర కోరుచున్నారు.

సీఐటీడీ సంస్థతో ఐతమ్‌కు ఎంఓయు ఒప్పందం

- విద్యార్థులకు ఉద్యోగ సాధన సామర్థ్యం మరింతగా పెరుగుతుంది
- పారిశ్రామిక ఆధునిక తయారు విధానాలపై ప్రత్యేక అవగాహన
- ఐతమ్ కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వివి నాగేశ్వరరావు

విశాలాంధ - టెక్కలి : సిఐటిడి సంస్థతో ఐతమ్ కు ఎంఓయు ఒప్పందం జరిగిందని ఐతమ్ కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వివి నాగేశ్వరరావు అన్నారు. టెక్కలి సమీపంలోని ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం నిర్వహించిన నాలుగు వారాల ఇంజక్షన్ మోల్డింగ్ నైపుణ్య అభివృద్ధి శిక్షణా కార్యక్రమం విజయవంతంగా ముగిసిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐటిడి హైదరాబాద్ డైరెక్టర్ టీ విజయ్ కృష? కాంత్ హాజరయ్యారని అన్నారు. ఈ శిక్షణను ఎంఎస్ఎంఈ టూల్ రూమ్ సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టూల్ డిజైన్ హైదరాబాద్ నిపుణులు మద్దతితో అందించారని పేర్కొన్నారు. ఈ శిక్షణ ద్వారా హాండ్స్ ఁఆన్ ప్రదర్శనలు, ప్రయోగ్యకతల ద్వారా పారిశ్రమకు అవసరమైన ఆధునిక తయారు విధానాలపై విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కల్పించడం జరిగిందని స్పష్టం చేశారు. సాంకేతిక శిక్షణతో పాటు ఉద్యమ శీలత అభివృద్ధిపై ప్రత్యేక షెడ్యూలను అమలు చేయగా ఈ కార్యక్రమానికి మొత్తం 62 మంది మెకానికల్ ఇంజనీరింగ్ విద్యార్థులు పాల్గొని పారిశ్రామిక అనుగుణమైన నైపుణ్యాలను సంపాదించారని వివరించారు. అనంతరం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలకు మరియు సిఐటిడి హైదరాబాద్ మధ్య దీరకాలిక ఆశ్రమ అకాడమిక్ భాగ్యస్వామాన్ని బలోపేతం చేసే అవగాహన ఒప్పందం ఎంఓయు కుదుర్చుకున్నారు. ఈ అవగాహన ఒప్పందం ద్వారా విద్యార్థులకు సిఐటిడి ఆదునతన ప్రయోగశాలలు, సర్టిఫికేషన్ కోర్సులు, ప్రయోగ అభ్యాస అవకాశాలు అందుబాటులోకి వచ్చి వారి ఉద్యోగ సాధన సామర్థ్యంకి మరింతగా పెరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ శ్రీనివాసరావు, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగధిపతి పి శ్రీహరి, కన్వీనర్ డి అజాద్, కో కన్వీనర్ ఎం.వి రమణ మరియు సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.